**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది : 19 సెప్టెంబర్, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : డిఎడ్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలని కోరుతూ...**

**ఆర్యా!**

2018–20 విద్యా సంవత్సరంలో 27,000 మంది విద్యార్థులు యాజమాన్య కోటా కింద డిఎడ్ అడ్మిషను పొంది శిక్షణ పొందారు. యాజమాన్యాలు మోసంచేసి బోగస్ అడ్మిషను ఇచ్చాయని, వాటికి అనుమతి లేనందున పరీక్షలు నిర్వహించలేమని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. అడ్మిషన్లు చెల్లవని హైకోర్టు తీర్పు నిచ్చింది. ఈ స్థితిలో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారమయమైంది. యాజమాన్యాలు చేసిన తప్పుకు విద్యార్థుల్ని బలిచేయడం న్యాయం కాదు. లక్షలాది రూపాయల ఫీజులు చెల్లించారు. వారు శిక్షణ తీసుకున్నారు. అర్హత పొందారు. కావున వారికి వెంటనే పరీక్షలు నిర్వహించి వారి భవిష్యత్తును కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ నెల 28న జరిగే కౌన్సిలింగులో అడ్మిషను పొందే విద్యార్థులతో పాటు యాజమాన్య కోటా విద్యార్థులకు కూడా పరీక్షలు నిర్వహించాలని కోరుతున్నాను. అనుమతి లేకుండా సంస్థలను నడిపి అడ్మిషన్లు నిర్వహించిన యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి